విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 21 జులై 2025 పేజీలు : 5 వెల : 2.00


# వరంగల్ అభివృద్ధిలో మరో అడుగు

## క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సూచన



వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలి అంటూ సీఎం రేవంత్ రెడ్డిని వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం కోరింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యువతకు నాణ్యమైన విద్య, క్రీడా ప్రోత్సాహం అందించడంలో సీఎం తీసుకుంటున్న చర్యలకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఇప్పటికే అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధిత్వం వహించారని, కొందరు అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా పొందారని గుర్తు చేశారు. ప్రస్తుతం వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉండగా, ఇది పెరుగుతున్న జనాభా, క్రీడాకారుల అవసరాలను తీర్చలేకపోతుందని వివరించారు. అందువల్ల హనుమకొండ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటుతోపాటు, ప్రత్యేకంగా క్రికెట్ స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు అవసరమైన 30 ఎకరాల %ఖఖణూ% భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలో జాతీయ రహదారి 163కి ఆనుకుని అందుబాటులో ఉందని తెలిపారు. వరంగల్ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా, ఉత్తర తెలంగాణలో విద్యా, వైద్య, ఇంజనీరింగ్, నిట్, కాకతీయ యూనివర్సిటీ వంటి విద్యా కేంద్రాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. క్రికెట్‌కి యువతలో అధిక ఆసక్తి ఉన్నందున, వరంగల్‌లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉందని వివరించారు. ఇప్పటికే సీఎం తీసుకుంటున్న నగర అభివృద్ధి చర్యలలో భాగంగా క్రికెట్ స్టేడియం మంజూరైతే వరంగల్ నగరానికి మణిహారంగా మారుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు చేసిన ఈ విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తక్షణమే సంబంధిత శాఖ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడి, వరంగల్‌లో క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించి తగిన విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, త్వరలోనే క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ, తెలంగాణ ప్రజలకు అలర్ట్

## ఈ జిల్లాల్లో కుండపోత వానలు




నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో గురువారం నాటికి అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో పాటు బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాబోయే ఐదు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈదురు గాలులతోపాటు.. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది. అమరావతి వాతావరణ కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో 12 జిల్లాలకు వర్ష సూచన చేసింది.. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఆదివారం అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి-మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. తెలంగాణలో సోమవారం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. 9 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.. మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. వాయువ్య, దాని సమీపంలోని ఈశాన్య రాజస్థాన్ ప్రాంతంలో ఉన్న వాయుగుండ కేంద్రం మీదుగా ఈశాన్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతుంది. దక్షిణ కర్ణాటక నుండి దక్షిణ కోస్తా ఆంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుండి 5.8 కి మీ మధ్యలో ఉపరితల ద్రోణి కొనసాగుతుంది. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు.

# మహిళలకు ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు

## సెర్ప్ ప్రతిపాదనలకు మంత్రి సీతక్క ఆమోదం




రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నది. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఆర్థిక చేయూత అందిస్తున్నది. అవకాశం ఉన్న ప్రతి రంగంలో వారిని ప్రోత్సహిస్తున్నది. ఇప్పటికే మహిళలకు పారిశ్రామికవాడల్లో 10 శాతం ప్లాట్లు కేటాయిస్తుండగా.. తాజాగా ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లనూ కేటాయించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో యూనిట్లు స్థాపించేలా ప్రణాళిక రూపొందించింది. ఆసక్తి ఉన్న మహిళలు ఈ యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశం కల్పిస్తున్నది. సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహకారం అందించనున్నది. ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్?స్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్) సాంకేతిక సహకారంతో యూనిట్లు ఏర్పాటు చేయనున్నది. ఆగ్రో ప్రాసెసింగ్?యూనిట్ల ప్రతిపాదనలకు మంత్రి సీతక్క ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైల్ సీఎం రేవంత్ రెడ్డి చెంతకు చేరింది. అక్కడి నుంచి అనుమతులు రాగానే యూనిట్ల ఏర్పాటు చేసేందుకు అధికారులుకసరత్తు చేస్తున్నారు. మహిళలకు మార్కెటింగ్?పై ప్రత్యేక శిక్షణ... ప్రభుత్వం మహిళలకు స్కిల్? డెవలప్?మెంట్ ట్రైనింగ్ ఇవ్వడంతోపాటు వ్యాపార రంగంలో మెళకువలు నేర్పిస్తున్నది. ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణతోపాటు ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలను మహిళలకు అప్పగించనున్నది. ఇక్రిశాట్ సాంకేతిక సహకారంతో యూనిట్ల ఏర్పాటు, ఆధునిక ప్రాసెసింగ్ టెక్నాలజీ, నాణ్యత, ఉత్పత్తులు తదితర అంశాలపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు. మహిళల ఉత్పత్తులను వివిధ మార్కెట్లతో అనుసంధానం చేయనున్నారు. స్థానికంగా విక్రయించడంతోపాటు ఈ- కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మార్కెట్లకు తరలించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ యూనిట్ల ఏర్పాటుతో వేలాదిమంది మహిళలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు...



**-కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ పట్టణంలోని కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించిన కలెక్టర్. తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా తంతు జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బోనాలు ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి, ఘనమైన చరిత్రకు నిదర్శనమని అన్నారు. ప్రతి ఇంటిలోనూ బోనాల సంబరాలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ జీవన విధానం ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మవారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## శ్రీ ఉజ్జయిని మహంకాళి మాతకు వాడవాడల తొట్టెల ఊరేగింపు



**-బోనమెత్తిన...**
**-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి...**
**-మహంకాళి మాతకు ఘనంగా పూజలు...**

**రామాయంపేట జూలై21(మన వార్త ప్రతినిధి నరేందర్)**

ఆషాడ మాసం చివరి ఆదివారం రామాయంపేట అమ్మోరు గడ్డ మహంకాళి అమ్మవారి ప్రత్యేక ఉత్సవాలు, ఆదివారం బోనాల ప్రదక్షణ వాడ వాడల నుండి తొట్టెల ఊరేగింపులు పోతరాజుల విన్యాసాలతో బండ్ల ప్రదర్శనతో అమ్మవారికి భక్తులు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. రామాయంపేట పట్టణంలో దుర్గమ్మ బస్తి దుర్గా యువసేన, సగర సంగం, ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా అమ్మవారికి తొట్టెల, పోతరాజులతో గొర్రెపోతుల కొటారి బండ్లతో, ఉత్సవాలు జరగడం, అమ్మవారికి సమర్పించడం జరిగింది. చిలుకల గల్లి నుండి దుర్గామాత సంగం ఆధ్వర్యంలో తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. అక్కల గల్లీ నుండి ముదిరాజ్ సంఘం తుల్జా భవాని నిర్వాహక సంఘం ఆధ్వర్యంలో పోతరాజులు అమ్మవారికి తొట్టెలలు ఎంతో ఆడంబరంగా నిర్వహించారు. దుర్గమ్మ బస్తి దుర్గా యువసేన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించుకొని మొక్కలు చెల్లించుకున్నారు, అనంతరం ఆమె మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## జమ్మికుంట అవొపా ఆర్యవైశ్య అఫీషిల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో మెరిట్ అవార్డ్స్...



**జమ్మికుంట, జులై 20(మనవార్త)** జమ్మికుంట అవొపా ఆర్యవైశ్య అఫీషిల్స్ అండ్ ప్రొఫెష నల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక గీతా మందిర్ లో మెరిట్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జోనల్ జనరల్ సెక్రెటరీ అయిత ఈశ్వర్ ప్రసాద్, నేటి ఈ కార్యక్రమ ప్రధాన వక్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల ప్రెసిడెంట్ సుదర్శన్ రావడం పాల్గొన్నారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్ ,ఇంజనీరింగ్ మరియు మెడికల్ లో



అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యతోనే గుర్తింపు వస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి చదువులో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జోనల్ నాయకులు బచ్చు రమేష్, జమ్మికుంట ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్ ,ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, మరియు సీనియర్ సభ్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, రావి కంటి సురేందర్,బాదం రమేష్ బాబు,బచ్చు శివకుమార్ మరియుహుజురాబాద్ అవొపా అధ్యక్షులు ఈశ్వరయ్య మరియుకార్యవర్గ సభ్యులు అయినటువంటి రావికంటి పవన్ కుమార్ తాడిశెట్టి సురేష, వ్యాంసాని రమేష,మాదూరి జగదీశ్వర్,తంగేళ్ల పెల్లి రాజ భాస్కర్, యాద శ్రీనివాస్, పుల్లూరి చంద్రశేఖర్,గోలి సాంబశివుడు,చెట్ల చంద్రమౌళి,జిల్లా బాధ్యులు అయిత సుధాకర్,దేవునూరి సాంబయ్య,మీడియా కన్వీనర్ భూపతి సంతోష్, అవొపా సభ్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ శ్రీ కనక దుర్గా దేవి బోనాల పండుగలో పాల్గొన్న...



**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...**

**నిజాంపేట్, జులై20,(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిజాంపేట్ ప్రజలు,నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ కనక దుర్గా అమ్మవారి బోనాల పండుగలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. శివశక్తుల శిగాలు, పోతురాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి, యువకిరణ్ రెడ్డి, శంకర్ యాదవ్, కోలన్ మహిపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్, రాజశేఖర్, సుధాకర్ 191 అధ్యక్షులు, శ్రీహర్ష, ఉదయ్, మూర్గేష్, భూపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పరమేష్, రవీందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి మరియు భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి సత్కారం



**మల్యాల, జులై 20 (మన వార్త ప్రతినిధి)**

మల్యాల కేంద్రానికి చెందిన కొండబత్తిని రత్నశ్రీ ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్ ఆధ్వర్యంలోని కులస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఏడాది వెలువడిన ఫలితాల్లో విద్యార్థిని 986/1000 మార్కులు సాధించి పలువురి ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, కుసుమ రాజు, తాటిపాముల శ్రీహరి, కొక్కుల సుధాకర్, కుసుమ శంకరయ్య, వడ్డేపల్లి రాజయ్య, వేముల సంతోష్, గుండేటి మోహన్, కుసుమ రాజయ్య, పన్నాటి సంతోష్, అడువాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు తిరుపతి, వీరబత్తిని ప్రతాప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**మల్యాల, జులై 20 (మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్ ఆధ్వర్యంలోని కులస్తులు ఆదివారం సీఎం రేవంత్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉ ద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట సవరణ చేసిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, కుసుమ రాజు, తాటిపాముల శ్రీహరి, కొక్కుల సుధాకర్, కుసుమ శంకరయ్య, వడ్డేపల్లి రాజయ్య, వేముల సంతోష్, గుండేటి మోహన్, కుసుమ రాజయ్య, పన్నాటి సంతోష్, అడువాల కృష్ణ, కొండబత్తిని విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, శనిగరపు తిరుపతి, వీరబత్తిని ప్రతాప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయ అభివృద్ధికి భూమిపూజ ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూలై 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ పట్టణంలోని భీమేశ్వర స్వామి ఆలయంలో రూ.3.44 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ ఈఓ రాదాబాయి హాజరయ్యారు. రాజన్న ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిందని, ఈ ఆలయం లక్షలాది భక్తుల ఆధ్యాత్మిక నమ్మకాలకు నిలయమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

## హన్మాజీపేట నక్కవాగుపై నూతన బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూలై 20 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట నక్క వాగుపై 11.55 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు, ఎన్నో దశాబ్దాలుగా తాము పడుతున్న కష్టాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జూలై 23న విద్యాసంస్థల(పాఠశాలలు, కళాశాలల) బంద్ ను విజయవంతం చేయండి



**-ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్ గోడ పత్రికవిడుదల...**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగు లోత్ వంశీ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 20( మనవార్త ప్రతినిధి)**

జూలూరుపాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ. (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా రాష్ట్ర వ్యాపిత బంద్ కు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులు పసుపులేటి పవన్,చపలమడుగు హర్ష వర్ధన్, సమందుల సందీప్,జస్వంత్,సూర్య రుషి వరన్ కిరణ్ సాయి కుమార్ తదితరుల పాల్గొన్నారు

### తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడులబ్ధిదారుల ఎంపిక నిర్వహించి

## ముగ్గులు పోసి పనుల ప్రారంభానికి శ్రీకారం



**తొగుట జూలై 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆర్భాటంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా తొగుట మండలం మంతూర్ గ్రామంలో లబ్ధిదారులు పాల హేమలత భర్త పాల శ్రీనివాస్ గౌడ్ వారి సొంత స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి ఇందిరమ్మ కమిటీ సభ్యులు డాక్టర్ చందు మాజీ ఉపా సర్పంచ్ రాయపోల్ మండల కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు భూషణంగౌడ్. గ్రామ కార్యదర్శి మాషుమ్ అలీ కిషన్ గౌడ్ చల్ల యాదగిరి మురళి ఆధ్వర్యంలో ముగ్గులు పోసి అందుకు కావలసిన సామాగ్రిని సమకూర్చుకునే పనిలో ఉన్నారుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆర్భాటంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా తొగుట మండలం మంతూర్ గ్రామంలో లబ్ధిదారులు పాల హేమలత భర్త పాల శ్రీనివాస్ గౌడ్ వారి సొంత స్థలాల్లో ఇల్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్నం యాదగిరి ఇందిరమ్మ కమిటీ సభ్యులు డాక్టర్ చందు మాజీ ఉపా సర్పంచ్ రాయపోల్ మండల కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు భూషణంగౌడ్. గ్రామ కార్యదర్శి మాషుమ్ అలీ కిషన్ గౌడ్ చల్ల యాదగిరి మురళి ఆధ్వర్యంలో ముగ్గులు పోసి అందుకు కావలసిన సామాగ్రిని సమకూర్చుకునే పనిలో ఉన్నారు


## వశిష్ట స్కూల్లో బోనాల పండుగ



**మల్యాల, జులై 20(మన వార్త ప్రతినిధి)**

మల్యాలలోని వశిష్ట స్కూల్లో ఆషాడ మాసంలో భాగమైన "బోనాల పండుగ"ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజు అవతారాలలో అలరించారు. పెద్దపులి వేషధారణలతో పిల్లలందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ముదాం తిరుపతి మాట్లాడుతూ.. భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం అని, ఈ సందర్భంగా బోనాల విశిష్టతను పిల్లలకు వివరించారు.

## నూతన రేషన్ కార్డులను అందచేసిన తాసిల్దార్ షేక్ కరీం...



**నార్సింగి జూలై 20 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండలం లోని శేరిపల్లి, జప్తి శివునూరు, శంఖాపూర్ గ్రామాలలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శేరిపల్లి 54, జప్తి శివునూరు 58, శంఖాపూర్ లో 59 మొత్తం 171 నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు అందించారు. శేరిపల్లి 120, జప్తి శివునూరు 112, శంఖాపూర్ 109 మొత్తం 341 మార్పులు చేర్పులు చేసిన కార్డులను అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు, మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకొని అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పొందాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలి తమ స్వప్రయోజనాల కోసం కృషి చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో నూతనంగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని, దానిలో బాగంగనే నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శేరిపల్లి లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భరత్, మాజీ సర్పంచ్ తాళ్ళ కృష్ణ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు లక్ష్మీ నరసింహులు, చెప్యాల బాలాజీ, రాజశేఖర్, మైసయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ గ్రామా ప్రజలకు ఆపద్బాంధవుడు అయిన చింతపల్లి వెంకటయ్య గౌడ్



**మాడుగుల. జులై 21. మనవార్త ప్రతినిధి.** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని చింతపల్లి వెంకటయ్య గౌడ్ సందర్శించారు. విద్యార్థులకు మధ్యన భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు గురించి తెలుసుకున్న వెంకటయ్య గౌడ్ విద్యార్థులకు బాలబాలికలకు సొంత నిధులతో వాలీబాల్ కిట్లు మరియు విద్యార్థులకు భోజనం చేయడానికి ప్రతి ఒక్కరికి ప్లేట్లు అందజేశారు. పాఠశాలలో ఎలాంటి అసరాలు ఉన్న తమకు తెలిజేయజేయలని విద్యార్థులకోసంఎప్పుడూఅందుబాటులో ఉంటానని చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిళ్ళమసయ్య. నాయినియాదయ్య. ఎం. డి రహీం. గోరేట్ల వెంకటయ్య. మేకల సాయిలు. బచామోని మల్లేష్. ఉడుతాల నర్సింహ. నకరకని వెంకటయ్య. నకరకని రాములు. పులి వెంకటేశ్ .బురెలా సుమన్ గౌడ్. బాలమోని యాదయ్య. పులి సురేశ్. తాండ్ర చెన్నయ్య. నకరకంటి పెదయ్య. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## త్వరలో యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రిక టీవీ చానల్....



**– ఇకపై సత్యనారాయణస్వామి వ్రత పూజ టికెట్ ధర 1000...**

**–శ్రీవాణి ట్రస్ట్ తరహాలో 5 వేలతో గరుడ టికెట్లు...**

**–యాదగిరిగుట్ట ఆలయం ఈవో వెంకట్రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై /20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తిరుమల తిరుపతి యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో వైటీడీ పబ్లికేషన్ సంస్థ తరఫున త్వరలోనే 'యాదగిరి' ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక , టీవీ చానల్‌ను తీసుకురానున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ , ఆలయ ఈవో ఎస్. వెంకట్‌రావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొండ కింద పార్కింగ్ ప్రాంతంలో వాహన పూజా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 800 ఉన్న సత్యనారాయణస్వామి వ్రత పూజా టికెట్ ధరను రూ. 1000 చేయనున్నట్లు తెలిపారు. నాణ్య మైన విద్యుత్ సరఫరా కోసం రూ. 20 కోట్ల వ్యయంతో 4 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ , 4మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వామివారి శీఘ్ర దర్శనానికి తిరుమల శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా రూ. 5 వేల విలువైన గరుడ టికెట్లను తీసుకురానున్నట్లు తెలిపారు. టికెట్లు పొందిన భక్తులకు సుప్రభాత సేవ నుంచి రాత్రి శయనోత్సవ వేళ వరకు అంతరాలయ ప్రవేశం కల్పించడంతో పాటు స్వామివారి వేద ఆశీర్వచనం , కండువా , కనుము , అయిదు లడ్డూలు , కిలో పులిహోర , కొండపైకి వాహనం అనుమతించి , ఏ సమయంలోనైనా దర్శించుకునే వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామని , అనుమతులు రాగానే అమలు చేస్తామని తెలిపారు. రూ. 3.6 కోట్ల వ్యయంతో 70 అడుగుల పొడవైన ఆంజనేయ , గరుడ , ప్రహ్లాద , రామానుజ , యాదమహర్షి విగ్రహాల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేశామని ఆలయ ఈవో తెలిపారు.


## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు...



**నార్సింగి జూలై 20**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆషాడం మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా గౌడ సంఘం పెద్ద గౌడ్ సంధిగారి శ్రీనివాస్ గౌడ్ ఇంటి నుండి ఘటం బోనం బయలుదేరగా మహిళలు చిన్నారులు మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకొని వెళ్లారు, డప్పు చప్పులు పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మోరు తల్లికి, పోచమ్మకు, ఎల్లమ్మకు బోనాలు తీసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పడి పంటలు బాగా పండాలని, షేర్ పల్లి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత గ్రామ ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు, పండుగలు మన సాంస్కృతికి గౌరవాన్ని చాటే విధంగా జరుపుకోవడం జరుగుతుందని అందరూ కూడా ఐక్యంగా ఉండడానికి పండుగలు ఎంతో దోహదపడతాయని అన్నారు, ఆ అమ్మవారి కృప అందరిపైనా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్ళ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సందిగారి నర్సాగౌడ్, కోశాధికారులు సందిగారి చంద్రగౌడ్, తాళ్ళ స్వామి గౌడ్ మాజీ అధ్యక్షులు తాళ్ళ పెద్ద కృష్ణ గౌడ్, తాళ్ళ చిన్న కృష్ణ గౌడ్, సందిగారి రామగౌడ్, తాళ్ళ శివకుమార్ గౌడ్, సందిగారి అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రం గౌడ్, మధు గౌడ్, నాగులగారి అశోక్ గౌడ్, సందిగారి వెంకటస్వామి గౌడ్, అజయ్ గౌడ్ తతిదరులు పాల్గొన్నారు.న్నట్లు తెలిపారు. టికెట్లు పొందిన భక్తులకు సుప్రభాత సేవ నుంచి రాత్రి శయనోత్సవ వేళ వరకు అంతరాలయ ప్రవేశం కల్పించడంతో పాటు స్వామివారి వేద ఆశీర్వచనం , కండువా , కనుము , అయిదు లడ్డూలు , కిలో పులిహోర , కొండపైకి వాహనం అనుమతించి , ఏ సమయంలోనైనా దర్శించుకునే వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామని , అనుమతులు రాగానే అమలు చేస్తామని తెలిపారు. రూ. 3.6 కోట్ల వ్యయంతో 70 అడుగుల పొడవైన ఆంజనేయ , గరుడ , ప్రహ్లాద , రామానుజ , యాదమహర్షి విగ్రహాల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేశామని ఆలయ ఈవో తెలిపారు.

## ఘనంగా మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్న భక్తులు...



**రామాయంపేట జూలై 20(మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు, దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, టి పి సి సి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, దేవాలయం వద్ద వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీపీసీసీ సభ్యుడు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యుల పర్యవేక్షణలో ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో దేవాలయానికి తరలివచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు, దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణను సుప్రభాత రావు ప్రారంభించారు, ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని రైతులు సంతోషంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నది తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాండురంగాచారి, కార్యవర్గ సభ్యులు దోమకొండ యాదగిరి, మర్కు గంగారం, పిట్లప్రకాష్, బైరం స్వప్న కుమార్, అనిత శ్రీశైలం, దారం సంతోష్ కుమార్ గుప్తా, భూమా కిషన్, గుడాల లింగం, రామచంద్రం, సత్తయ్య, మంజుల సుందర్ సింగ్, సామల రవి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు దేమేయాదగిరి, చిలుక గంగాధర్, కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకటేష్, స్వామి, దేవుని రాజు, వినయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు...



**చేగుంట జూలై 20**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఆషాడ మాసం మహంకాళి అమ్మవారికి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, మహిళలు బోనాలను అమ్మవారికి ప్రదక్షణ చేసి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు అదేవిధంగా అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు, ఉత్సవాలకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ సందర్భంగా ఆలయ పూజారి తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంతింతై వటుడింతై అన్న విధంగా దేవాలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, దాతల సహకారంతో వార్షికోత్సవ ఉత్సవాలు దేవాలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని వారు తెలిపారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు,అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని రైతులంతా సంతోషంగా ఉండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో ప్రభుత్వ విప్....



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ అలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య గుడ్ మార్నింగ్ అంటూ మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి , వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిని , వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని , మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా , ఇందిరమ్మ ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు , మండల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మహా నగర అభివృద్ధికి కీలక మైలు రాయి స్పోర్ట్స్ స్కూల్,స్టేడియం



**–ముఖ్యమంత్రి సానుకూల స్పందనతో ఉత్సాహంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు...**

**హనుమకొండ జులై 20(మనవార్త ప్రతినిధి):**వరంగల్ మహా నగర ప్రాంత అభివృద్ధిలో మరో చారిత్రక ముందడుగు పడింది. స్పోర్ట్స్ స్కూల్ ఆధునిక సదుపాయాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఆదివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల శాసన సభ్యులు,రేవూరి ప్రకాష్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు,పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లు కలిసి వినతి పత్రం అందజేశారు. రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ లో స్పోర్ట్స్ అకాడమీ పాఠశాల,క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేలు వినతిని అందించారు. ఈ అభివృద్ధి ప్రతిపాదనను సీఎంకి వివరంగా విన్నవించగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి,కావాల్సిన విధి విధానాలను రూపొందించాలని కోరారు. ఎమ్మెల్యేలు ఐకమత్యం,కృషి ఫలితంగా ఈ మౌలిక సదుపాయాలు మంజూరు కావడం విశేషం. ఈ ప్రాజెక్ట్ ప్రారంభానికి సంబంధించిన భూమి,బడ్జెట్, కార్యాచరణ ప్రణాళికలు త్వరలోనే అధికారికంగా వెల్లడికాబోతున్నాయనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాక పత్రికలకు వివరించారు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యేలు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం....




**జగిత్యాల జిల్లా: జులై 20(మన వార్త ప్రతినిధి)**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం అని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులు , మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారంజిల్లా కేంద్రంలోనీ తహసిల్ చౌరస్తాలోని ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్లా శ్యామ్ అధ్యక్షతన ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు లు పాల్గొనీ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూదేశానికి అంబేద్కర్ చేసిన అమూల్యమైన సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అని అన్నారు. భారతదేశనికి అంబేద్కర్ అందించిన ఆలోచన విశ్వవ్యాప్తం అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీస్ కోసం అనేక పోరాటాలు మహనీయులు చేసారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని రక్షణలు చాలా వెనుక బడిన వర్గాలు తెలుసుకోకుండా ఉన్నారు. ప్రతి ఆదివారం నిమ్న వర్గాలకు సంబందించిన ఒక ముఖ్యమైన ఆర్టికల్ పై వివరణ చెప్పువాల్సిందిగా సూచించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్నా ఇట్టి కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆకాన్షించారు. రాజ్యాంగం పరిరక్షణ చేసుకోవాలని రాజ్యాంగన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ అనే గొప్ప అత్యున్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నల్ల శ్యామును అభినందించారు . అనంతరం నల్ల శ్యామ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక సూరి లాంటి వాడని భారత రాజ్యాంగ రాజ్యాంగాన్ని లిఖించిన ఒక గొప్ప మహా మేధావి కార్యక్రమాన్ని నిర్వహించే గొప్ప అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులుగా నియామకం పొందిన నేపత్యంలో కొప్పుల ఈశ్వర్ ని డిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్లా శ్యామ్ , అంబేద్కర్ సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు న్యాయవాది రాగం రమేష్, ప్రధాన కార్యదర్శి మేనేని రవిందర్ రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, గొల్లపల్లి మాజీ జడ్పిటిసి గోస్కుల జలందర్, మాధవరావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి,మట్టిపూలు పత్రిక ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య , అంబేద్కర్ సంఘ నాయకులు మద్దెల నారాయణ, న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారాయణ, న్యాయవాది కంచి సురేష్ , కాయితి శ్రీనివాస్,పల్లె రవి, బొట్ల విజయ్, రతన్, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, పొనగంటి రాజయ్య, బుర్ర ప్రవీన్, పొనగంటి రాజారత్నం, ఐలేని ఆనందరావు, లక్ష్మణ్, దాసండ్ల కమలాకర్, పడిదం వెంకటేష్, నల్ల సురేష్, తూము వెంకటేష్,తూము పూర్ణచందర్, ముద్దమళ్ళ ప్రవీణ్ కుమార్, దాసరి లచ్చయ్య , కంటె అంజయ్య, బొంకంటి రవి, నర్ర రాజేందర్, కడమండ వెంకటి, ఆవారి చందు, భీమ సత్తయ్య, బలభక్తుల కిషన్, అటుకుల సులోచన, ఎడ్ల లక్ష్మిరవి చెందోలి సర్పంచ్,మ్యాదరి శ్రీహరి, దాసరి ప్రవీణ్, రాగం రమేష్, జనప వెంకటేష్, బుయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, మూగల జలందర్, సంగ మల్లేశం, శ్రీపతి మనోహర్, శమి , సాయికుమార్ , రాజేందర్ రావు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంద్ర మహిళా శక్తి సంబరాలలో మహిళలకు ఘోర అవమానాలు





**జులై 20 మనవార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంద్ర మహిళ శక్తి సంబరాలు ప్రోగ్రాం పెట్టడం జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గంలోనినలుమూలల నుండి భారీ సంఖ్యలో నారీమణులు పాల్గొన్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా మధ్యాహ్నం ఇంద్ర మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న వారికి భోజన సదుపాయం కల్పించారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుంచి వెళ్లిపోయారు.మీటింగ్ తర్వాత భోజనాల దగ్గర వందల మంది మహిళలు ఉంటే వంద మందికి ప్లేట్లు. 150 మందికి తగ్గ భోజనం వండినట్టు సౌకర్యాలు కల్పించారు. 10.15. నిమిషాల్లో భోజనం అయిపోవడం జరిగింది.భోజనం బాధ్యతలు అప్పజెప్పిన వ్యక్తి ఎవరున్నారు అంటే మాకు తెలియదు అనే సమాధానం వచ్చింది. వంట దగ్గర ఉన్న మహిళల ప్రవర్తన దూడుస్తూ గా మాటలతో భోజనానికి వచ్చిన మహిళలను వంటకు కావలసిన కూరలు ఉన్న అవి భద్రంగా దాచిపెట్టుకొని ఇవ్వలేదు.లేవు లేవు అయిపోయాయని ఇక్కడి నుంచి వెళ్లిపొండి అంటూ దుడుసుగా ప్రవర్తించారు.ఇంద్ర మహిళా శక్తి సంబరాలు అని ఫంక్షన్ హాల్ రప్పించుకొని భోజనాల దగ్గర కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడిందని ఇలా వందలకొద్దీ మహిళలను మీటింగ్ కు రప్పించుకొని మధ్యాహ్న సమయంలో వందల మంది మహిళలకు భోజనం దొరకలేదు. కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు పెడుతూ అక్కడి నుంచి కాలినడకన మహిళలు వెళ్లిపోవడం జరిగింది.మహిళా మణులకు మీటింగ్ తర్వాత మధ్యాహ్నం భోజనాల మెయింటెనెన్స్ ఎవరికి ఇచ్చారో తెలియదు కానీ వాళ్లు చేతులెత్తేసి పారిపోయారు.ఈ సంబరాలకు వచ్చిన మహిళలు ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ సంబరాలు కాదనిమహిళలనుఅవమానించడానికి మీటింగ్ కు పిలిపించారని ఫంక్షన్ హాల్ నుండి వెళ్లిపోయారు. ఈ మీటింగ్ ద్వారా మహిళలను పిలిచి రేషన్ కార్డు ఇచ్చుడు. చెక్కులు ఇచ్చుడు ఏంటో కానీ భోజనాల దగ్గర ఘోరంగా అవమానించడం కొందరు మహిళలకు గాయాలు కావడం మహిళా మణులకు కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు పిలిచి అవమానించడమేనని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎప్పుడైనా మీటింగ్ పెట్టినప్పుడు పూర్తి వసతులు ఉంటేనే మీటింగ్ పెట్టాలని ఇలా చాలీచాలని వసతులు పెట్టి అవమానిస్తే మహిళల ఆగ్రహానికి గురవుతారని రాబోయే ఎలక్షన్ లో అది కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములపై ప్రభావతం పడుతుందని మహిళలు హెచ్చరించడం జరిగింది.

## ఐక్యతతోనే అధికారం,బీసీలందరూ సంఘటితం కావాలి



**హనుమకొండ జులై 20(మనవార్త ప్రతినిధి):** ఐక్యతతోనే బీసీల రాజ్యాధికారం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.జన అధికార సమితి,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రాసిన ఓబీసీ ల పోరుబాట పుస్తక సమీక్ష కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీసీలందరూ చైతన్యమై.ఏకం కావాల్సి ఉందని అన్నారు బీసీలందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు.బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.పార్టీలకతీతంగా సంఘాలకతీతంగా బీసీ ఉద్యమం ఎక్కడ జరిగినా అక్కడ వినయ్ భాస్కర్ అండగా ఉంటారని తెలిపారు.బీసీ ఉద్యమాల్లో ఎప్పుడూ ముందుంటానన్నారు. నరహరి రాసిన ఓబీసీ ల పోరుబాట పుస్తకం బీసీలకు ఒక దిక్సూచిగా పనిచేస్తుందన్నారు.బీసీ ఉద్యమాలలో పాల్గొంటూనే హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ,ములుగు రోడ్డు ప్రాంతాల్లో పూలే విగ్రహ స్థాపనకు కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు.బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ అందరం కలిసి కట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు వన్నాల శ్రీరాములు సాంబార్ ఈ సన్మారావు ప్రసాదరావు,సతీష్ పలువురు వివర్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## కాటేపల్లి టైర్ల కంపెనీని పరిశీలించిన ప్రభుత్వ విప్....



**-కంపెనీల పరిమిషన్ పై.. కాలుష్యం పై పూర్తి విచారణ జరపాలి...**
**-కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసి వేయాలి...**
**-జిల్లా కలెక్టర్ ను కోరిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 20 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టైర్ల కంపెనీని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఆదివారం రోజు మార్నింగ్ వాక్ లో సందర్శించారు. తాజాగా పలు యూట్యూబ్ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఆధారంగా ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య స్వయంగా క్షేత్రస్థాయిలో కంపెనీని పరిశీలించారు అక్కడ జరిగే క్రియలను పరిశీలించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగు తుందని , కంపెనీ ఏర్పాటుకు గతంలో పర్మిషన్ తీసుకున్నారా..? ఇప్పటి ప్రభుత్వంలో పర్మిషన్ తీసుకున్నారా..? అడిగి తెలుసుకున్నారు. గతంలో తీసుకున్న పర్మిషన్ పై కంపెనీ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై తమపై తమ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అప్పటి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచి గ్రామసభల ద్వారా ఆ కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. కంపెనీలో అన్ని ప్రక్రియలను పరిశీలించిన అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పొల్యూషన్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ ప్రాంతంలో ఏర్పడిన కంపెనీల పరిమిషన్స్ పై , జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని , ఒకవేళ ఈ కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న చెరుకు



**చేగుంట జూలై 20 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలోని మహంకాళి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించుకొని మొక్కలు చెల్లించుకున్నారు, దుబ్బాక నియోజకవర్గం దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం శుభాకాంక్షలు అందరి పైన ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వెంగళరావు, ఆయితపరంజ్యోతి,యూత్ కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, అన్నం ఆంజనేయులు, భాస్కర్, భాగ్యరాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కురుమ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్కంటి కనకయ్య



**గజ్వేల్ జూలై 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి 3 వార్డులో ఇటీవల అనారోగ్యంతో మర్కంటి సాయిరాజ్ మృతి చెందారు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, 4000/ఆర్థిక సహాయం అందజేసిన లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ వారితో పాటు వార్డు అధ్యక్షులు శ్రీరాం మల్లేశం, బి ఆర్ ఎస్ నాయకులు మర్కంటి కిష్టయ్య, మర్కంటి రాజానర్సింహా, మర్కంటి నర్సయ్య తదితరులు ఉన్నారు

## కమ్యూనిస్టు పార్టీ గ్రామ గ్రామానినిర్మాణం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడికిలా పని చేయాలి




**భద్రాద్రికొత్తగూడెం జులై 20,, (మన వార్త ప్రతినిధి)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమే నిరంతరం నిరుపేదల నిర్భాగ్యుల అండగా ఉంటుందని కార్మిక కర్షక శ్రామిక వర్గ పోరాటాలలో ముందు నిలుస్తుందని ఎర్ర జెండా నిరుపేదలకు అండగా ఉంటుందని పెట్టుబడిదారుల కబంద హస్తాల నుండి సామాన్య ప్రజలను కాపాడుకోవడంలో ఎర్రజెండా సమరసిల పోరాటాలు సాగిస్తున్నదని అందుకే ఎర్రజెండాకు ఎనలేని ఆదరణ లభిస్తున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పా ష అన్నారు, శనివారం రాత్రి రామవరం ఎస్సీబీ నగర్ శెట్టిబలిజ సంఘం కమ్యూనిటీ హాల్ నందు రామవరం లోని 6 7 8 9 10 11 12 డివిజన్లు మరియు టూ, ఇంక్లైన్, ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీల బ్రాంచ్ మహాసభ పేయ్యల రంగారావు, గుగులోతు నగేష్ తోటకూర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాబీర్ పాష మాట్లాడుతూ రామవరం ప్రాంతానికి కమ్యూనిస్టు పార్టీకి ఎంతో అనుబంధ ఉందని ఈ ప్రాంతం నుండి ఎంతోమంది ఉద్యమ నాయకులు కమ్యూనిజం విస్తరణ కోసం కృషి చేశారని వారి అడుగుజాడలో ఇప్పుడున్న కార్యకర్తలు నాయకులు నిబద్ధతతో నిష్కల్మషంగా పనిచేయాలని నిరంతరం బస్తీలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం కోసం అండగా ఉండాలని ఎక్కడ పేద ప్రజలకు సమస్య ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త అండగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ సభ్యులు గనిగండ్ల వీరస్వామి వంగా వెంకట్, సెంట్రల్ కమిటీ సభ్యులు రమణమూర్తి కొత్తగూడెం మున్సిపాలిటీ 8వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల జమలయ్య 10వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు 11వ వార్డు కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య శ్రీనివాస్ 12వ వార్డు కౌన్సిలర్ సుధాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫయుం సహాయ కార్యదర్శి ఖయ్యూం జిల్లా నాయకులు బరిగెల భూపేష్ మహిళా సమైక్య జిల్లా నాయకురాలు బ రిగెల సంపూర్ణ. పాల్గొని ప్రసంగించారు అనంతరం సిపిఐ పార్టీ రామవరం బ్రాంచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,రామవరం బ్రాంచ్ కార్యదర్శిగా మద్రి గోపి కృష్ణ జ్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తూముల శ్రీనివాస్ బ్రాంచ్ డివిజన్ కన్వీనర్ గా మండల రాజేశ్వర రావు లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకోవడం జరిగినది,

## ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి



**శంకరపట్నం:జూలై20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ముద్దసాని దామోదర్ రెడ్డి చేసిన సేవలు మరువ లేవని మోరే ప్రభాకర్ అన్నారు.స్వర్గీయ దామోదర్ రెడ్డి 69వ జయంతి సందర్భంగా ఆదివారం శంకరపట్నం మండల కేంద్రం,మొలంగూర్ గ్రామంలో మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో ముద్దసాని దామోదర్ రెడ్డి 69వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు.ముద్దసాని చిత్ర పటానికి పూలవమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మోరే ప్రభాకర్ మాట్లాడుతూ,,అప్పటి కమలాపూర్ నియోజకవర్గం ఇప్పటి హుజురాబాద్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున శాసనసభ్యుడిగా నాలుగుసార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారక రామారావుల మంత్రివర్గంలో యువజన వ్యవహారాలు,పర్యాటక, రవాణా,సాంకేతిక శాఖల మంత్రిగా 3 సార్లు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా కూడా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు.స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు దామోదర్ రెడ్డిని కమలాపూర్ కుర్రోడు అని ముద్దుగా పిలిచే వారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బైరి తిరుపతి, కదిరే కొమురయ్య,ఎండి షాబీర్,గొడిశాల రాములు,వీరమళ్ళ,సముద్రాల సంపత్,ముద్దసాని అభిమానూలు,టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెసులో చేరుతున్నారు...



**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ...**

**చిన్నశంకరంపేట, జూలై 20(మన వార్త ప్రతినిధి నరేందర్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ అన్నారు. ఆదివారం చిన్న శంకరంపేట మండలంలోని కొరివిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓరువలేని బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. అనంతరం గ్రామ కమిటీని నియమించారు అధ్యక్షుడిగా నునావత్ నర్సింలు, ఉపాధ్యక్షులుగా యాదగిరి,ముత్తి గల నవీన్, ప్రధాన కార్యదర్శిగా ముత్తిగల రామచందర్ తోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. బిఆర్ఎస్కు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కుమార్, రామచందర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం గ్రామపంచాయతీ ముందు నిరసన ఇందిరమ్మ గృహ నిర్మాణంలో అవకతవకలు అర్హులైన వారికి ఇవ్వాలని నిరసన



**-బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 20 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, జగన్నాధపురం, గ్రామపంచాయతీ, ముందు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో, అర్హులకు ఇల్లు మంజూరు చేయాలని ,జరిగిన నిరసన కార్యక్రమంలో. బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ, మొదటి దశ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అర్హులైన వారికి కాకుండా అను అర్హులు ఉన్న వ్యక్తులకు ఇవ్వడం, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు, గ్రామసభలు లేకుండా వారికి నచ్చిన వారికి ఇచ్చుకోవడం జరిగింది ,అట్టి కమిటీని వెంటనే రద్దు చేయాలని, ఏదున్న గ్రామసభల ద్వారా తీర్మానం చేసి అర్హులను గుర్తించాలని కొత్తగా 200 మందికి అర్హులు ఉన్న వారికి అవకాశం కల్పించాలని,మరియు జగన్నాధపురం గ్రామపంచాయతీ పాల్వంచ మండలంలో గ్రామ పంచాయతీ మేజర్ గ్రామపంచాయతీ, సుమారు 3000 మంది ఓట్ బ్యాంకింగ్ ఉన్న గ్రామపంచాయతీ ,5 వేల జనాభా ఉన్న గ్రామపంచాయతీ మండలంలోని మేజర్ పంచాయతీ జగన్నాధపురం గ్రామపంచాయతీ, అప్పుడు చిన్న పంచాయతీలకు కేటాయించినట్లు మొదటి దశలో కేవలం 29 ఇళ్ళను కేటాయించడం బాధాకరమైన విషయం,అర్హులు చాలామంది ఉన్నారు బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి, వ్యవస్థాపక అధ్యక్షుడు బాబురావు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన పూజారుల శివశక్తుల సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపధ్యక్షులు బాబురావు మహారాజ్, గ్రామ నాయకులు జరుపల వెంకటేష్, భూక్య కుమార్, ముడ్ సేవియా, ధర్మసోత్ రమేష్, పిసా కమిటీ అధ్యక్షులు జగన్నాధపురం, జాటోత్ శంకర్ సాదు, జాటోత్ లక్ష్మ తండా నాయక్,బానోత్ బిలియా, బోడ బిచ్చా, షేక్ మోతిన్ సాహెబ్, బానోత్ వెంకటేష్, హనుమాన్ నాయక్, శర్మ, రమేష్, మహిళలు, సాలి, లాలమ్మ,, నాగమణి, రోజా బి, బుల్లి, పార్వతి, సరస్వతి, పద్మ, పుల్లమ్మ, నాగదుర్గ, లలిత, తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి.. మమ్ములను చల్లంగా చూడమ్మా



**మల్యాల, జులై 20(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన నూతన ఆలయంలో కొలువుదీరిన పెద్దమ్మ తల్లికి ముదిరాజ్ కుల బాంధవులు ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. భోజనం అని అర్థం కలిగిన బోనం అమ్మవారికి సమర్పించే నైవేద్యం అని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నేపథ్యంలో మహిళలంతా సాంప్రదాయ దుస్తుల్లో బోనాన్ని నెత్తిన పెట్టుకొని, డప్పు చప్పుళ్ళ నడుమ పెద్దమ్మ తల్లి ఆలయం వరకు చేరుకొని, అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, పెద్దమ్మ తల్లి... మా కుటుంబాలను చల్లంగా చూడమ్మా అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఊరంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి



**వాజేడు జులై 20 మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపేల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగరా బొగత జలపాతం కళకళలాడుతుంది. ఆదివారం సెలవు కావడంతో వివిద ప్రాంతాల నుండి పర్యాటకులు తరలివచ్చారు. ఎత్తయినా కొండపై నుండి జలవారుతున్న జలపాతన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. బొగత అందాలను కెమెరాలో బందించారు. సెల్ఫీలతో సందడి చేశారు. జలపాతం వద్ద ఉన్న కొలనులో ఉత్సవంగా జలకలాడారు.

## పి పి వెంకటేష్ ను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘ సభ్యులు...



**నిజాంపేట జూలై 20 (మన వార్త ప్రతినిధి నరేందర్)** మెదక్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన తాడెం వెంకటేష్ ను నిజాంపేట మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు బిడ్డ జిల్లాకు పిపి గా అయినందున వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మునముందు జిల్లా స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ మున్నూరు కాపు కుల సంఘ సభ్యుల అభ్యున్నతి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మాజీ సొసైటీ చైర్మన్ దేశెట్టి లింగం, నాయిని లక్ష్మణ్,వెంకటేశం,ఆకుల రమేష్, నర్సింలు,తాడెం కొమరయ్య,మల్లేశం, బాలరాజు,ఆకుల నారాయణ, బాజా అంజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు దారిన పడద్దు



**-సీఐ మచ్చ శివకుమార్...**

**హానుమకొండ జులై 20(మనవార్త ప్రతినిధి):**కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు పెద్దమ్మ గడ్డ ఏరియాలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత అలవాటు పడితే జరిగే అనర్థాల మీద అవగాహన ఉండాలని,రాత్రి వేళలో తమ పిల్లలు రోడ్లమీద అనవసరంగా తిరగకుండా వారు ఏం చేస్తున్నారు వారిపై పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని,అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అనేక నేరాలు కట్టడి చేయవచ్చు అని తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సెక్టార్ ఎస్సై పరశురాములు ఏఎస్ఐ రఘునారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# నార్సింగి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సృజన...




**నార్సింగి జూలై 19(మన వార్తా ప్రతినిధి నరేందర్)** ట్రైనింగ్ ఎస్ఐ గా ఉన్న బీమరి సృజన కు తొలి పోస్టింగ్ లో నార్సింగి స్టేషన్ కేటాయిస్తూ ఈ నెల 17 న జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయగా, స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ ను వీఆర్ మెదక్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన సృజన మాట్లాడుతూ మండలంలో శాంతి పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డ వారు ఎంతటి వారైనా సహించేది లేదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, అక్రమమద్యం, గంజాయి క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, చట్టానికి ఎవరు కూడా చుట్టం కాదని చట్టపరిధిలోనే పనులు చేసుకోవాలని ఆమె సూచించారు, మండల ప్రజలు, నాయకులు శాంతి భద్రత కోసం సహకరించాలని ఆమె కోరారు. గత రెండు సంవత్సరాలుగా నార్సింగి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ బదిలీ పై వెళ్లారు ఈ సందర్భంగా బీజేపీ నార్సింగి శాఖ తరపున పార్టీ నాయకులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ మండలంలో విధుల నిర్వహణ లో సహకారం అందించిన మండల ప్రజలకు, నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. నార్సింగి పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బీమరి సృజన కామారెడ్డి జిల్లా బీబీపేట గ్రామానికి చెందిన భీమరి పోచయ్య కూతురు సృజనా తండ్రి 2011 రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, తల్లి మంజుల వ్యవసాయం చేస్తూ తన తమ్ముడిని తన ముగ్గురు అక్కచెల్లెలను పోషించింది, సృజన ఇప్పటివరకు ఎలాంటి పోటీ పరీక్షలు రాయలేదు, మొదటి ప్రయత్నంలోనే ఆమె ఎస్సై ఉద్యోగం సాధించారు, ఎస్సై ఉద్యోగం సాధించిన సృజనకు తన మేనమామ రామాయంపేట సొసైటీ మాజీ చైర్మన్ నస్కల్ గ్రామానికి దేశెట్టి లింగం అన్ని రకాలుగా ఆమెకు సపోర్ట్ చేశారు.

# టెట్రా హెడ్రాన్ స్కూల్స్ లో ఉచిత హెల్త్ క్యాంప్..



**జమ్మికుంట, జులై 20( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ లోని టెట్రా హెడ్రాన్ స్కూల్స్ లోవిజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత హెల్త్ చెకప్ నిర్వహించినట్లుటెట్రా హెడ్రాన్ స్కూల్స్ చైర్మన్ ముచ్చ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గాధం రవివర్మ ఏం.డి. పెడియాట్రిక్స్ పిల్లలను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. తదనంతరం టెట్రా హెడ్రాన్ స్కూల్స్ చైర్మన్ ముచ్చ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుందని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలిపారు. తదనంతరం హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహించి చిన్నపిల్లలకి తెలియకుండా వచ్చేటువంటి కంటి చూపు సమస్యలు, పోషకాహార లోపం మరియు ఇతర వైద్య సమస్యలు గుర్తించి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని స్కూల్ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత చిల్డ్రన్స్ ఆసుపత్రి హుజురాబాద్ నిర్వాహకులు ఎల్క దేవేందర్ రెడ్డి, ఎడవెల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు మహాలక్ష్మి ఐ కేర్ సిబ్బంది ఏం. కేసరి నందన్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా మహంకాళి జాతర ఉత్సవాలు



**తూప్రాన్ జులై 20 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పట్టణంలో ఉజ్జయిని మహంకాళి జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఘనంగా చేశారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో కల్లుఘటం బోనాలను ఊరేగించారు. అనంతరం కుల సంఘాల వారిగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి ఓడి బియ్యం పోశారు. అమ్మవారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా తూప్రాన్ ఎస్సై శివానందం ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కిరాణా వార్తక సంఘం, మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో పులిహోర, స్వీట్లను భక్తులకు పంపిణీ చేశారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం...



**-ఒకరు మృతి మహిళకు తీవ్రగాయాలు...**

**పెబ్బేరు.జూలై20 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలోని రంగాపురం జాతీయ రహదారిపై శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకరు మృతి చెందగా మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణానికి చెందిన దూదేకుల చిన్న, షాద్ నగర్ లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం తన భార్య పద్మ ప్రియతో కలిసి తన స్వంత కారులో కర్నూల్ కు బయలుదేరారు. మార్గమధ్యలో పెబ్బేరు మండలం రంగాపురం జాతీయ రహదారిపై సందర్శిని హొటల్ ముందు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో దూదేకుల చిన్న (37) అక్కడికక్కడే మృతిచెందగా మృతుడి భార్య పద్మప్రియకు తీవ్ర గాయాలతో ఎడమ కాలు వెళ్లడంతో హైవే అంబులెన్స్లో కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు అన్న దూదేకుల ఖాసిం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు, మత్తు వ్యసనాలపై అవగాహన



**జైనూర్: జూలై 20 ( మన వార్త) ప్రతినిధి జిల్లా ఎస్పీ శ్రీ కాంతి లాల్ పాటిల్ (ఐపీఎస్)** ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ ఏఎస్పీ శ్రీ చిత్తరంజన్ (ఐపీఎస్) మార్గదర్శకత్వంలో, జైనూర్ సీఐ ఎల్పుల రమేష్ మరియు ఎస్సై రవికుమార్ రవికుమార్ సిర్పూర్ యు ఎస్ ఐ, శ్రీ రామకృష్ణ ( యు), (లింగాపూర్) ఎస్సై గంగన్న పర్యవేక్షణలో జైనూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. గెలిచిన టీం ని బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇబ్బందులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధులకు వాకింగ్ స్టిక్స్ స్టాండ్స్ అందజేత



**దేవరకద్ర,జులై20(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నిర్వెన్ గ్రామంలో తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ఆధ్వర్యంలో నడవడానికి చేతకాని వృద్ధులకు వాకింగ్ స్టిక్స్, స్టాండ్స్ అందజేశారు. అదే విధంగా దోడగుంట ఆంజనేయులుకి అనే బాబుకి నడవటానికి రానందుకు వీల్ చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోనకంటి రవి,రాజనగరం రామకృష్ణ,యం.భాస్కర్,వెంకటేష్,పెద్ది రవి,సాయి,బుచ్చన్న,శ్రీశైలం,అంజి, నవీన్,బాలు,చంటి,గ్రామ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

# బోనాల సంబరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత



**-సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతున్న బోనాల సంబురాలు...**

**-ప్రతి ఒక్కరిపై గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలి...**

**- సంబురాల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ జూలై 20( మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన బోనాల సంబరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాముఖ్యత కల్పిస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ప్రజ్ఞాపూర్ లో జరిగిన బోనాల పండగ సంబరాల్లో పాల్గొని ఆయన గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని ప్రతి ఒక్కరి నమ్మకం కాగా, శుభ్రత, పవిత్రతతో మహిళలు సమర్పించే బోనం (భోజనం) అమ్మవారు స్వీకరిస్తుందని అన్నారు. గ్రామ దేవతలకు బోనం సమర్పిస్తే ఎలాంటి వ్యాధులు సోకవని, ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా గ్రామదేవతలు రక్షిస్తారని గ్రామీణుల ప్రగాఢ విశ్వాసమని వివరించారు. కాగా ఈ సందర్భంగా డప్పు చప్పుల మధ్య నిర్వహించిన పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల జోస్యం, బోనాల ఊరేగింపు తదితర విశేషంగా ఆకట్టుకున్నాయి.